# నలిగిన గులాబి




రచన : పొరనంది లోకనాథేశ్వరరావ్

ఎవరో ఆత్మీయులుతప్ప, పెండ్లి కొచ్చిన బంధు మిత్రులంతా వెళిపోయారు. అనాడే "శోభనం".

సంధ్యానమయం శోభ సంగది అలంక రించటంలో, అమ్మలక్కలు హడావుడిగా వున్నారు. శోభనపు పెళ్లికూతుర్ని అంటే మా 'లక్ష్మి'ని వరసైనవాళ్లు కేరింతాలు కొడ్తున్నారు.

నాకేమీతోచక మేడమీద వరండాలో యీజీ చేర్‌లో కూచొని, మధురస్మృతుల్లో తేలి పోతున్నాను.

ఇంతలో 'టప్'మని నా ఒళ్ళో గులాబీ పూవు.

'ఎవతదీ?' అంటూ కుర్చీలోంచి వెను దిరిగేనరికి—

"కాఫీకప్పుతో .... పెళ్లికూతురి అక్కగారు వదినె."

"ఏం మరదిగారు, జడుసుకున్నారా...." అంటూ కాఫీకప్పు చేతికిచ్చింది.

"జడుసుకోలేదు పూవుతాకగానే ఉల్లి పడ్డాను."

"అంత సుకుమారమైతే ఎట్లా మరి...." అంటూ నా ఒళ్ళోని గులాబీపూవు తీసుకొంది వదినె.

నేను కాఫీ త్రాగుతున్నా....

"కాఫీ బాగుందా...." అంటూ ఓరగా చూస్తోంది వదినె.

"చాలా బాగుంది"

"అలాగేం....ఏదీ...." అంటూ నాచేతిలోని కప్పుతీసుకొని మిగిలిన కాఫీ త్రాగేసింది.

ఆమె చర్యలు నాకేం అర్థం కావటంలా. 'సరే ఏమిటో చూదాం' అనుకొని బిగిసి కూచున్నా మాట్లాడక.

"మరదిగారిమాటే బంగారంలా వుందే" అంటూ యీజీచేర్ తాకుతూ నుంచుంది. నేను కుర్చీలో చేరబడ్డానేమో, వెనక్కు చేతు లుంచుకొని, నా చేతివ్రేళ్లు ఆమె వక్షోజాలకి తగుల్తున్నాయి. ఆమెకదలక అలానే నుంచొని నా క్రాపు నిమురుతోంది.

నాపేరు 'మరదిగారు'కాదు "వదినెగారూ" అంటూ కుర్చీలోంచి లేచేను. ఆమె అక్కడే నుంచొని అశాదృక్కులతో కాలిబొటనవ్రేలును నేల రాస్తోంది.

"మధూ"

"ఏం వదినా"

"మధూ" అంటూ ఆమె నాకు దగ్గరగా వస్తోంది.

"అలా నుంచుండిపోయారే! అవతలంతా హడావుడిగా వుంటే"

"అయితే, నన్ను వెళ్ళిపొమ్మనా భావం"

"అబ్బే — ఎంతమాట"

"మధూ! ఒక్కమాటచెబుతా వింటావా?"

"ఏమిటి వదినా అది?"

"ఏంలేదు....నీవు పెండ్లిచూపులకు వచ్చిన నాడే, నా మనసు నీయందు లగ్నమైంది...."

"వదినా!"

"ఔను, మధూ, నేను నీ ప్రణయాన్ని అర్థిస్తున్నాను...." అంటూ ఆమె నా చేయి పట్టుకొంది.

ఆనాటిరాత్రి శోభనం....నాభార్యకు నేనెట్లా ద్రోహంచేసేది ? నా కంతా అయోమయంగా వుంది...........

"మీకేం మతిపోయిందా వదినా! నేను మీ చెల్లెలిభర్తనన్న సంగతి మరచారా .... తొలి నాటిరాత్రే....ద్రోహం...."

"లేదు మధూ లేదు....నా చెల్లెలికి ద్రోహం చేసే తలపు నా కెన్నటికీ లేదు. ఆమె నా ప్రాణం....కాని యువతికి సహజమైన నా వాంఛ తీర్చమని నిన్ను అర్థిస్తున్నా...."

"క్షమించండి........"

"అంతేనా మధూ....మైకంతో నా ఒళ్ళు ఎలా సలసలా మరగిపోతోందో చూడు .... నా జీవితంలో యిదే ఆఖరికోర్కె....నాచెల్లి అను మతి తీసుకొనే...."

"ఏమంటున్నావ్ వదినా, మీ చెల్లి అను మతి తీసుకొని...."

"అవును మధూ....నాచెల్లి ఏమీ అనుకోదు. అమె అనుమతిపొందే నన్ను కనికరించు...." అంటూ వదిన నాచేయి పట్టుకొంది.

ఆమెచేతివ్రేళ్ళు నా తలనిమురుతున్నాయి. సంధ్యచీకట్లు! నాకు తెలియకుండానే నా చేతులు వదినె నడుము చుట్టేశాయి. తీయని బాధ మధురక్షణాలు !!!

"అబ్బా!" అంటూ అలసిసొలసి లేచింది వదినె.

"కడసారికౌగిలిమధూ" అంటూ గాఢంగా కౌగిలించుకొని, వెచ్చటిముద్దుతో వెర్రెత్తించి, కాఫీకప్పుతో వదినె మేడమెట్లు దిగిపోయింది.

తివాసీమీద 'నలిగిన గులాబీ' నన్నుచూచి నవ్వుతోంది.

★

